APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## కొవ్వూరులో జనసేన సంబరాలు




3లో

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 51 బుధవారం 22 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

# డబ్బులు ఇస్తేనే డబుల్ బెడ్ రూమ్...

- అవకతవకలు కాదు సమూలంగా పేద కుటుంబాల అణచివేత..
- డబుల్ బెడ్ రూమ్ పాపం మంత్రి, ఎంపీకి శాపంగా మారనుందా?..
- ఇండ్లకు నాడు బాల్క సుమన్ బీజం..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

ప్రజలను కాపాడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడి ప్రజలను దోచుకుంటున్న తీరుకు అద్దం పడుతుంది మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో రెండు నెలల క్రితం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లక్కీ డ్రా హడావుడి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, మండల అధికారులు సహా పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది సమక్షంలో రెండోవ విడత లక్కీ డ్రా ఆగస్టు నెలలో నిర్వహించిన ఇప్పటికీ ఇండ్లకు సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచడం గమనార్హం. లక్కీ డ్రా అలాగే గతంలో పాలకులు బరోసా ఇచ్చిన పలువురు బాధితులు, అర్హుల జాబితా ప్రభుత్వ కార్యాలయంలో బహిరంగంగా ప్రకటించాలని నిబంధనలు ఉన్న లెక్క చేయని వైనం మండల రెవెన్యూ అధికారుల్లో సాక్షాత్కరిస్తుంది.

మిగతా 6లో




# తుఫాన్ల సహాయక చర్యల్లో టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం



- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4--5 రోజుల్లోనే గాడిన పెట్టాం
- తుఫాన్లు...కరవుపై ఒకేసారి కేంద్ర బృందాలు ఏపీలో పర్యటిస్తున్నాయి
- ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం
- తుఫాన్లలో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం
- అర్నబ్, మురసు తుఫాన్ల సహాయక చర్యలపై ఆర్టీజీఎస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,**నీలగిరి వార్త**

వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుఫాన్లలో ప్రాణనష్టాన్ని నివారిస్తూ, ఆస్తినష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. వరుస తుఫాన్లపై ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తుఫాన్ల సమయంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది రాత్రిపగలు అలుపు లేకుండా పనిచేశారని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభావిత జిల్లాల కలెక్టర్లు టీమ్ లీడర్లుగా వ్యవహరించి సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదలుకుని స్వర్ణ

మిగతా 2లో

# కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!

- దేశంలో ఎన్నికల సంస్కరణలు అత్యవసరమని వ్యాఖ్య
- సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం ఘాటు స్పందన

- ఇవి ఎన్నికలు కాదు, ఏకపక్షంగా జరిగిన సెలక్షన్లు
- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రక్రియ హైజాక్
- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- చంద్రబాబు, పోలీస్ వ్యవస్థ, ఎస్ఈసీపై తీవ్ర విమర్శలు
- ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వలేదని ఆరోపణ
- అధికార పార్టీ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదు.. ది
- ఆ పార్టీనే సెలెక్ట్ చేసిందని ఎద్దేవా



అమరావతి, **నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న వేళ, వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ఘాటు గా స్పందించారు. ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ, ఇవి ఎలక్షన్లు కావని, సెలెక్షన్లు అని ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు.చంద్రబాబు, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినం దనలు తెలిపారు. ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వ కుండా ఎన్నికల్లో అద్భుతంగా ఎలా గెలవచ్చో నిరూ పించినందుకు చంద్రబాబు టీమ్, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్!" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. నామినేషన్ల దగ్గరి నుంచి మొదలుకొని స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ,

- మిగతా 2లో పేజీలో

# మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశం

## మున్సిపల్ ఎన్నికల విజయంపై మంత్రి నారా లోకేశ్ స్పందన

- ప్రజా తీర్పును వినయంతో స్వీకరిస్తున్నాం
- గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజల ఆశీర్వాదమే ఈ విజయం
- గెలుపొందిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అభినందనలు
- కూటమి విజయం కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- ఎన్నికలు ముగిశాయి.. ఇక మా ఏకైక లక్ష్యం ప్రజాసేవే
- ప్రజల ఆకాంక్షల సాధనకు మరింత కష్టపడి పనిచేస్తాం
- మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్



**నీలగిరి వార్త**పురపాలిక ఎన్నికల ఫలితాలు సంబరాలు చేసుకోవడానికి కాదని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశమని రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న నేపథ్యంలో,

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు విశ్వాసం చూపారు

- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే విజయం పునరావృతం చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల విజయాలు ప్రభుత్వ పాలనకు ప్రజామోదం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం

- ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా విజయం కూటమిదే
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం
- కూటమి అభ్యర్థుల విజయంపై పవన్ కళ్యాణ్ హర్షం
- జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం




అమరావతి, **నీలగిరి వార్త**

నగర పాలక, పుర పాలక, నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి పక్షాలకు దక్కుతున్న అఖండ విజయాలు– మా ప్రభుత్వ పాలనకి దక్కిన మద్దతుగా భావిస్తున్నాము. ఇది ఎంతో అమూల్యమైన తీర్పు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల పట్టణ

## దేశీయ మార్కెట్లలో మళ్లీ బుల్ జోరు..




2లో

7ల. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లకు భారీ డిమాండ్

8ల. సెన్సెక్స్ 76,917 పాయింట్ల వద్ద ముగింపు.. నిఫ్టీ 23,810కు చేరిక

9ల. మార్కెట్ ర్యాలీలో మెరిసిన బ్యాంకింగ్, ఆటో,

10ల. ఎల్‌టీసీజీ పన్నుపై కేంద్రం సానుకూల

## రూ.5 కోట్లు ఇవ్వకుంటే లేపేస్తాం..



2లో

# తుఫాన్ల సహాయక చర్యల్లో టీమ్ స్పిరిట్‌తో పనిచేశాం

వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌తో పనిచేశారని పేర్కొన్నారు.

అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతోనే సహాయక చర్యలను సమర్థంగా నిర్వహించగలిగామని సీఎం చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను త్వరగా పునరుద్ధరించడమే లక్ష్యంగా అందరం సమష్టిగా కృషి చేశామని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజల కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో రక్షణ, సహాయక చర్యలు, పునరావాసం అనే మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. తుఫాన్ల గమనాన్ని, గాలుల వేగాన్ని, వర్షపాత అంచనాలను నిరంతరం విశ్లేషిస్తూ ముందస్తు ప్రణాళికతో వ్యవహరించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి యంత్రాంగానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని చేరవేశామని, అవేర్ వ్యవస్థ ద్వారా అందిన డేటాను విశ్లేషించి నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ, నీటి మళ్లింపు తదితర అంశాలపై చేసిన అంచనాలు క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చినప్పుడు 90 శాతం వరకు సరైనవిగా తేలాయని పేర్కొన్నారు. ముంపు గ్రామాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక సిబ్బంది, పరికరాలను అక్కడ మోహరించడంతో సహాయక చర్యలను వేగంగా చేపట్టగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### 4--5 రోజుల్లోనే పూర్తి చేశాం:

తుఫాన్ల కారణంగా వివిధ జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి కేవలం 4--5 రోజుల్లోనే సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సుమారు 31 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోగా, 4,095 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, 548 సబ్‌స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఇంత భారీగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు సాధారణంగా కనీసం 20 రోజుల సమయం పట్టేదని, అయితే పక్కా ప్రణాళిక, సమన్వయం, సిబ్బంది అంకితభావంతో నాలుగైదు రోజుల్లోనే పునరుద్ధరణ సాధ్యమైందని సీఎం చంద్రబాబు వివరించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ నిరంతరం పనిచేశారని చెప్పారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా చెట్లను తొలగిస్తూ, కూలిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారని, స్తంభాలు పాతేందుకు పెద్ద సంఖ్యలో డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగించామని తెలిపారు. ఆక్వా చెరువుల్లోనూ విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వేలాది చెట్లు నేలకొరిగినా సిబ్బంది వర్షంలోనే వాటిని తొలగించి పునరుద్ధరణ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేసి సరఫరాను త్వరగా పునరుద్ధరించారని ముఖ్యమంత్రి అభినం దించారు.5 వేల మంది గర్భిణుల తరలింపు..

. 1029 కాన్పులు:తుఫాన్ల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు, వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన సుమారు 5 వేల మంది గర్భిణులను ముందుగానే గుర్తించి ఆస్పత్రులకు తరలించామని వెల్లడించారు. ఈ వారం రోజుల్లోనే 1,029 మంది గర్భిణులకు ప్రసవాలు జరిగాయని వివరించారు. గర్భిణులు, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించామని చెప్పారు.

# 29 రైళ్లపై దక్షిణ మధ్య రైల్వే నియంత్రణ

విజయవాడ, ఒంగోలు, గూడూరు రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. కరవది రైల్వే స్టేషన్ వద్ద తీవ్ర వేగంతో గాలులు వీస్తున్న పరిస్థితి. తుఫాన్ పరిస్థితుల నేపథ్యంలో రైళ్ల రాకపోకలపై దక్షిణ మధ్య రైల్వే నియంత్రణ విధించింది. మొత్తం 29 రైళ్లపై తుఫాన్ ప్రభావం ఉండటంతో 19 అప్, 10 డౌన్ రైళ్లపై అధికారులు నియంత్రణ విధించారు. కొన్ని రైళ్లను రద్దు చేయగా.. మరికొన్ని దారి మళ్లించడంతో పాటు రీషెడ్యూల్ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రైళ్ల నియంత్రణ కొనసాగుతుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణానికి ముందు రైళ్ల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైళ్ల సమాచారం కోసం ఎన్టీఈఎస్ యాప్‌ను పరిశీలించాలని తెలిపారు. ప్రయాణికులు అధికారిక రైల్వే ప్రకటనలను మాత్రమే అనుసరించాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి పట్టం

పెనుకొండ, పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్ ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు జై కొట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించారని మంత్రి సవిత తెలిపారు.

### పరిషత్ ఎన్నికల్లోనూ స్వీప్ చేస్తాం...

పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ... పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రౌడీయిజం, గూండాయిజంతో భయభ్రాంతులకు గురిచేశారు - మాజీ మంత్రి రోజా



నగరి, నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. నగరి మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీ ఏడు వార్డులను కైవసం చేసుకోగా, పుత్తూరు మున్సిపాలిటీలో నాలుగు వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నగరిలో 3, 15, 18, 23, 26, 28, 38 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించగా పుత్తూరులో 4, 27, 29, 36 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.

ఈ సందర్భంగా విజయం సాధించిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు మాజీ మంత్రి ఆర్కే రోజాను కలిశారు. వారిని రోజా అభినందించారు. అనంతరం ఆమె కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో తమ పార్టీ అభ్యర్థులను అడ్డుకున్నారని ఆరోపించారు. రౌడీయిజం, గూండాయిజంతో అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. మూడు పార్టీలు కలిసి వైఎస్సార్‌సీపీపై పోటీ చేశాయని వ్యాఖ్యానించారు.అయినప్పటికీ తమ పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన వార్డుల్లో భారీ మెజార్టీలు సాధించారని రోజా తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, నారా లోకేష్ తీరుపై విమర్శలు గుప్పించారు. పోలీసులను, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం ఈ విజయాలు సాధించిందని రోజా ఆరోపించారు. ఇన్ని ఇబ్బందులు ఎదురైనా వైఎస్సార్‌సీపీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని ఆమె స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలకు ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పాలని రోజా పిలుపునిచ్చారు.

# దేశీయ మార్కెట్లలో మళ్లీ బుల్ జోరు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ఎల్‌టీసీజీ ట్యాక్స్ మినహాయింపు ఉంటుందన్న అంచనాలతో మార్కెట్ సెంటిమెంట్ బలపడింది. దీనికితోడు మన ఈక్విటీల్లోకి విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడమూ కలిసొచ్చింది. దాంతో సూచీలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లపైకి ఎగబాకింది. నిఫ్టీ (చీఅట్ఎ) సైతం 23,800 మార్కును దాటింది.సెన్సెక్స్ ఉదయం 76,288.65 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి ఇంట్రాడే గరిష్ఠాల వద్ద 1225.07 పాయింట్లు ఎగబాకి 76,917.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, ట్రెంట్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభపడ్డాయి. ముఖ్యంగా హిందుస్థాన్ యునిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 105.56 డాలర్ల వద్ద కొనసాగుతున్నది. బంగారం ఔన్స్ ధర 3,906.19 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయ మార్కెట్‌లోకి విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి, భారత మ్యూచువల్ ఫండ్‌లకు ఊరట కల్పించేందుకు ఈక్విటీ ప్రతిఫలాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను రద్దు చేయాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. వీటిని పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పడం విదేశీ మదుపర్లలో ఉత్సాహాన్ని నింపింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ఎల్‌టీసీజీ ట్యాక్స్ (ూజ+ఘఇ) మినహాయింపు ఉంటుందన్న అంచనాలతో మార్కెట్ సెంటిమెంట్ బలపడింది. దీనికితోడు మన ఈక్విటీల్లోకి విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడమూ కలిసొచ్చింది. దాంతో సూచీలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ (ూవఅంవఇ) 1200 పాయింట్లపైకి ఎగబాకింది. నిఫ్టీ (చీఅట్ఎ) సైతం 23,800 మార్కును దాటింది.సెన్సెక్స్ ఉదయం 76,288.65 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి ఇంట్రాడే గరిష్ఠాల వద్ద 1225.07 పాయింట్లు ఎగబాకి 76,917.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, ట్రెంట్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభపడ్డాయి. ముఖ్యంగా హిందుస్థాన్ యునిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి.

# కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!

పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం, చివరకు కౌంటింగ్ వరకు ప్రతీ దశను అధికార పక్షం హైజాక్ చేసిందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదని, అధికార పార్టీయే వారిని సెలెక్ట్ చేసిందని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టమవుతోందని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి
భారీ విజయం దిశగా దూసుకెళుతుండగా, వైసీపీ అనేకచోట్ల పరాజయం పాలవుతున్న నేపథ్యంలో జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## కూటమి ప్రభుత్వ పాలనపై పట్టణ నగర ప్రజలు విశ్వాసం చూపారు

ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన పార్టీ ఈవీఎంలను నిందించింది. ఇప్పుడు బ్యాలెట్ ద్వారా చేపట్టిన స్థానిక ఎన్నికలలోనూ ప్రజలు అదే స్థాయి విజయం కూటమికి ఇచ్చారు. ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షాన ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీకి దక్కిన బలమైన మద్దతు ఎంతో విలువైనది. చైర్మన్, మేయర్ అభ్యర్థులకి దక్కిన విజయాలు, ఆధిక్యతలు పరిశీలిస్తుంటే– పట్టణ, నగర ప్రజలు జనసేనకి ఇస్తున్న ఆదరణ ఎంతో విలువైనది. వారు పార్టీ పట్ల కనబరిచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాము. జనసేన, టీడీపీ, బీజేపీలకి అండగా నిలిచిన ఓటర్లకు ధన్యవాదాలు. విజేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గెలుపు కోసం కృషి చేసిన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులకి, కార్యకర్తలకు అభినందనలు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అనుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తాము. మునిసిపాలిటీ ఎన్నికల్లో వచ్చిన ఘన విజయాన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ సాధిస్తామనే విశ్వాసం ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశం

ప్రజా తీర్పును తమ ప్రభుత్వం ఎంతో వినయంతో స్వీకరిస్తోందని, ఈ గెలుపు పట్ల తాము పొంగిపోవడంలేదని ఆయన పేర్కొన్నారు. పురపాలిక ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ విజయం కోసం సమష్టిగా కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కూటమి తరపున గెలుపొందిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఎన్నికలు ముగిశాయి. ఇక మా ఏకైక లక్ష్యం సేవ మాత్రమే. పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేస్తాం. ఇక్కడ అహంకారానికి ఎలాంటి తావులేదు అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ అసలైన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.

వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గతంలో కంటే మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, దానిని నిబద్ధతతో నెరవేరుస్తామని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు

అమరావతి, రాష్ట్రంలోని 92 పురపాలక సంస్థల్లో ఎన్డీయే కూటమికి 93 నుంచి 95 శాతం స్థానాల్లో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టి, కూటమి ప్రభుత్వంపై తమ అచంచలమైన విశ్వాసాన్ని చాటుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకం, కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమ వెరసి ఈ అపూర్వ విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమం, వేగవంతంగా సాగుతున్న అభివృద్ధి, అందిస్తున్న పారదర్శక సుపరిపాలన,
కాపాడుతున్న సామాజిక న్యాయానికి ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారు. పరిపాలనా దక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధతపై, యువ నేత నారా లోకేష్ దార్శనికతపై, అలాగే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణం. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారానికి ప్రజలు ముక్తకంఠంతో జై కొట్టారు. కూటమి ప్రభుత్వ విధానాలకు బ్రహ్మరథం పట్టారు. పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగక పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు.

# ఊర చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమ గోడౌన్ కూల్చివేయాలి


## కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నేతలఫిర్యాదు



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త, కరీంనగర్ నగర పాలక సంస్థ 17వ డివిజన్ పరిధిలోని ఊర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన గోడౌన్‌ను వెంటనే కూల్చివేసి చెరువును పరిరక్షించాలని బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు కేంచ శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కేంచ శేఖర్ , బిజెపి నాయకులతో కలసి కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్దం శ్రీనివాస్, సర్దం మల్లేశం, సర్దం రాజు అనే వ్యక్తులు మున్సిపల్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా, కొత్తపల్లి పరిధిలోని ఊర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా గోడౌన్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. గతంలో ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు మున్సిపల్ అధికారులు ఈ నిర్మాణంపై నోటీసులు ఇచ్చి, కేటాయించిన ఇంటి నంబర్‌ను కూడా రద్దు చేశారని గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు గోడౌన్‌ను పూర్తిగా తొలగించలేదని పేర్కొన్నారు.ఈ ఫిర్యాదుపై కలెక్టర్, కమిషనర్ సానుకూలంగా స్పందించారని, ఆర్‌డీవో, ఇరిగేషన్ మున్సిపల్ అధికారులతో సమీక్షించి తక్షణమే ఆ అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తామని హామీ ఇచ్చారని కేంచ శేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్తునూరి హరీష్, జేరిపోతుల శ్రీకాంత్, దుబాయ్ సునీల్, ఎస్. రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి సోదరులతో కలిసి చిరు వ్యాపారులకు ఎగ్ కార్డులు పంపిణీ చేసిన.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కోడిగుడ్డు పుష్టికరమైన ఆహారమని,వీటి ద్వారా మన శరీరానికి అవసరమైన నాణ్యమైన ప్రోటీన్లు,విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఆయన సోదరుడు నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావుల ఆధ్వర్యాన వారి స్వగ్రామం పర్వతగిరిలోని నివాసంలో మంగళవారం మధ్యాహ్నం 30 మంది చిరు వ్యాపారులకు ఎగ్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పిల్లల ఎదుగుదలకు,కండరాల పుష్టికి,శరీరానికి అవసరమైన శక్తి కోడిగుడ్ల ద్వారా లభిస్తుందని వివరించారు.తక్కువ ధరలో అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే కోడిగుడ్లను ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పిస్తూ లబ్ధిదారులకు ఉపయోగపడే విధంగా ఎగ్ కార్డుల పంపిణీ చేపట్టిన దయాకర్ రావు, ప్రదీప్ రావు,వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు అభినందించారు.ఈ సందర్భంగా వ్యాపారులకు స్టాల్, సిలిండర్ మూకుడు,గంటెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టైలర్ కోట రవికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) సభ్యుల నివాళి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 3:

అనారోగ్యంతో అక్టోబర్ 23న మృతి చెందిన టైలర్ కోట రవికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) సభ్యులు నివాళులర్పించారు. నవంబర్ 3న రవి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) తరపున కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.వి. నరసింహారావు, బి. శంకరాచారి, ఎం.డి. కరీముల్లా, వి. పాపారావు, బి. రామారావు, ఎస్.కె. పెంటు సాహెబ్, కె. రాము, వి. వెంకటేశ్వర్లు, సమ్మయ్య, ఎం. వీరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026.

## విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం

## ఐజీ గజారావు భూపాల్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 (క్లస్టర్--డి) క్రీడా పోటీలను మంగళవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఐజీ గజారావు భూపాల్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజీ గజారావు భూపాల్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా, ఈ క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను, క్రీడల ఇన్‌చార్జి పోలీసు అధికారులను ఐజీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, కిట్స్ కళాశాల, భీమారంలోని ఎస్‌వీఎస్ కళాశాల క్రీడా మైదానాల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ యూనిట్లకు చెందిన సుమారు 1,458 మంది పోలీసు క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, అదనపు డీసీపీలు బాలస్వామి, ఏసీపీలు నర్సింహారావు, సదయ్య, మధుసూదన్, జానీ నర్సింహులు, ఏఆర్ అదనపు డీసీపీలు సురేష్, శ్రీనివాస్, నాగయ్య, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, క్రీడా నిర్వాహకులు, పోలీసు అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నవంబర్ 6న జరిగే కరీమాబాద్ ఉర్సు గుట్ట నరకాసుర వద ప్రాంతాన్ని పరిశీలించిన

## వరంగల్ మహా నగరపాలక సంస్థ సూపర్డెంట్ రాజ్ కుమార్, నిర్వహణ కమిటీ సభ్యులు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నవంబర్ 6 వ తారీఖున దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసురవద ఉత్సవాలకు విచ్చేయు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రౌండ్ అంతయు నీరు బురద లేకుండా తగు ఏర్పాటు చేయిస్తానని వరంగల్ మహా నగర పాలక సంస్థ సూపర్ ఇండెంట్ ఇంజనీర్ (ంవ)రాజ్ కుమార్ అన్నారు ఇటీవల కురిసిన వర్షం వల్ల కూడా గ్రౌండ్ అంతయు నీరు నిలిచి బురదగా తయారైందని దీనివల్ల ప్రజలకు ఉత్సవాలకు అసౌకర్యం కలుగుతుందని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ కు తెలియపరిచినారు సూపరిండెంట్ ఇంజనీర్ రాజకుమార్ గ్రౌండ్ అంతయు పరిశీలించి సమాంతరంగా ఉండటానికి గ్రౌండ్లో వర్షం నీరు బురద లేకుండా తగు ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్ సుకృత ను ఆదేశించినారు మిల్స్ కాలనీ ఎస్టేచ్ఓ కర్రె స్వామి గ్రౌండ్ను పరిశీలించి స్టేజి వద్దకు ఎవరు పడితే వారు రాకుండా ప్రజాప్రతినిధులకు అధికారులకు ఇబ్బందులు కలగకుండా బ్యారి కేడ్ లనుఏర్పాటు చేయాలన్నారు కుడా మైదానమును పరిశీలించిన వారిలో వరంగల్ మహా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాంబారి సంజీవ్ ఏ ఈ సుకృత మిల్స్ కాలనీ ఎస్ హెచ్ ఓ మిల్స్ కాలనీ కర్రే స్వామి సీఐ మంగీలాల్ వర్క్ ఇన్స్పెక్టర్ గుమ్మడి సుధాకర్ సాయి నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి మరుపల్ల గౌతం ,ఆవు నూరి రామ్మూర్తి ,వనం కుమార్, తౌటమ్ నరసింహా, కాటం సతీష్, ద్రౌపతి సురేష్, మాటేటి శ్యామ్, కుండె రాజు, ఆవునూరి అయిలేశం, మరుపల్ల శివ, మంద పవన్, పోలం రంజిత్, కుండే సదానందం, గౌడ కోటేశ్వర్, బలభద్ర శివకృష్ణ లు ఉన్నారు.

# కొవ్వూరులో జనసేన సంబరాలు




కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అఖండ విజయం సాధించింది. కొవ్వూరులో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన ఆరుగురు కౌన్సిలర్ అభ్యర్థులు నూరు శాతం స్థానాలను కైవసం చేసుకుని ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. గెలుపొందిన ఆరుగురు కౌన్సిలర్ అభ్యర్థులను నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, నాయకులు నగళ్లపాటి శ్రీనివాసులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ?ఈ సందర్భంగా టీవీ రామారావు మాట్లాడుతూ కొవ్వూరు మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు నూటికి నూరుశాతం నమ్మకంతో ఒకే తాటిపై నిలిచి ఈ గొప్ప విజయాన్ని అందించారని కొనియాడారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆశించిన విధంగానే ఎన్ని స్థానాలు ఉన్నాయనేది కాకుండా, పోటీ చేసిన ప్రతి చోటా గెలిచి ఆయన ఆశయాలను నెరవేర్చామని పేర్కొన్నారు. ఈ విజయంలో కూటమి నాయకుల సహకారం ఎంతో కీలకమైందని తెలిపారు.

?ఈ కార్యక్రమంలో గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులు డేగల రాంకుమార్, మారిశెట్టి స్నేహ సవేంద్రి మాట్లాడుతూ తమకు అఖండ విజయాన్ని అందించిన కొవ్వూరు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలో మరింత ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్ అభ్యర్థులు పోతేపల్లి విజయకుమార్, కళ్లేపల్లి ప్రభాత్ చంద్ర, ముత్యాల సాయికుమారితో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జనసేన కార్యాలయం వద్ద నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు

# జర్నలిస్ట్ శ్రీనివాస్ జాదవ్‌కు టీయూడబ్ల్యూజే ఘన నివాళి



కరీంనగర్ ప్రతినిధి నీలగి రి వార్త, జన గొంతుక ఎడిటర్, సీనియర్ జర్నలి స్ట్ శ్రీనివాస్ జాదవ్ మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజే యూ) కరీంనగర్ జిల్లా శాఖ ఘనంగా నివాళులర్పించినారు. యూనియ న్ జాతీయ కార్యదర్శి నగునూరి శేఖర్ మాట్లాడు తూ.. జాదవ్ అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ తక్షణ ఆర్థిక సాయంగా రూ.10 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యుడు నర్సింగోజు మహేంద్రాచారి ,తోట రమణ,బండి రఘు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పరకాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. పరకాల పట్టణ కేంద్రంలోని నూతన ప్రభు త్వ ఆసుపత్రిని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.అన్ని ప్రధాన వైద్య విభాగాలకు సంబంధించి ప్రత్యేక వైద్య నిపుణులు (స్పెషలిస్ట్ డాక్టర్లు) అందుబాటులో ఉన్నారని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అధిక వైద్య ఖర్చులు భరించలేక అప్పులపాలు కావద్దని, అవసరమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపునకు

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి .

## కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .





కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉమ్మడి వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారి గెలుపునకు మద్దతుగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డితో పాటు జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి , ఎం.డి. ఆయుబ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారుఅంతకముందు తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉద్యోగులు, విద్యార్థులు, పట్టభద్రులు, మేధావులను నాయకులు కోరారు. విద్యావంతుల సమస్యల పరిష్కారానికి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యావేత్తలకు అవకాశం ఇవ్వాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే అభ్యర్థి శ్రీ రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# నిరుపేద విద్యార్థి చదువుకు రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆర్థిక చేయూత




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.వరంగల్ తండ్రిని కోల్పోయిన నిరుపేద విద్యార్థి చదువుకు రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది.వరంగల్ లిటిల్ మాస్టర్ హైస్కూల్‌లో 1వ తరగతి చదువుతున్న కొంగ అరుష్‌కు ఏడాది విద్యా ఫీజు రూ.15, 000లను రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో చెల్లించడం జరిగింది.విద్యార్థి తల్లి కొంగ చందన భర్త కోవిడ్ సమయంలో మరణిం చడంతో కుటుంబ బాధ్యతలను ఒంటరి గా నిర్వహిస్తూ, తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించాలనే ఆశయంతో రోటరీ క్లబ్‌ను ఆశ్రయించారు. దీనిపై వెంటనే స్పందించిన రోటరీ క్లబ్ సభ్యులు విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పూర్తి విద్యా ఫీజును చెల్లించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు సోమ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని, పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ , మాజీ అధ్యక్షులు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు, మాట్లాడుతూ ఒక చిన్నారి చదువుకు అందించిన ఈ సహాయం అతని భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆకాంక్షించారు. రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ సెక్రెటరీ నాయిని అనిల్, సుంకనపల్లి శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## – సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: మున్సిపల్ కార్యాలయం అటెండెన్స్ వద్ద జరిగిన శానిటేషన్ కార్మికుల మీటింగ్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ, కమిషనర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి కామారెడ్డి మున్సిపల్ లో అనేకసార్లు ధర్నాలో నిరసనలు చేసిన కమిషనర్ పట్టించుకోవడం లేదు. తనతో మాట్లాడితే నాకు టైం లేదు నాకు టైం ఉన్నప్పుడు మీతో మాట్లా డతానని సమాధానం చెప్పు తప్పించుకుంటు న్నాడు కామారెడ్డి మున్సిపల్ లో చనిపోయిన కార్మికులు 60 సంవత్సరాలు నిండిన కార్మికులు సుమారు 40 మంది ఉన్నారు. వీరిని కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, కామారెడ్డి మున్సిపల్ లో శానిటేషన్ విభాగంలో కౌన్సిల్ తీర్మానం ప్రకారం 271 మంది ఉండాలి కానీ 220 మందే పనిచేస్తున్నారు . వార్డులలో పని కావడం లేదు ట్రాక్టర్లు ఆటోలు ఫిట్నెస్ లేవు బాగా లేవు పనిముట్లు లేవు ఇలా అనేక ఇబ్బందులు ఉన్నాయి. ఈ పని భారం కార్మికుల మీద పడుతుంది ఈ 271 మంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుండి కార్మికుల పని చేసినారు కానీ ఇప్పుడు పట్టణం పెరిగింది పాత కార్మికులను గాని ప్రజల అవసరాలరీత్యా కొత్త కార్మికులను గాని తీసుకోవడం లేదు మరియు చేస్తున్న కార్మికులు అనారోగ్య ఇంటి సమస్యల వల్ల బదిలీ పెట్టుకోకుండా పాత పద్ధతిని రద్దు చేస్తున్నానని కింద అధికారులకు ఆదేశాలిస్తున్నా డు. బదిలీ పెట్టుకునే అవకాశం కల్పించాలినీ డ్యూటీలోకి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం ముందు నెల క్రితం పనులు బంద్ చేసి మున్సిపల్ వద్ద నిరసన తెలియజేశాము. ఈ విషయాన్ని తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ వచ్చి మీరు మాతో చెప్తే ఏ సమస్య అయినా పరిష్కరిస్తామని వారే చెప్పారు కానీ ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేవు . పండుగ పేర్లతోటి కార్మికులతో ఆదివారం పండుగలని గవర్నమెంట్ ప్రోగ్రామ్స్ అన్ని అదనంగా డ్యూటీ చేపించుకుం టు ఆ డ్యూటీలు చేసిన వారికి అపుసెంట్లు వేసి వారి శ్రమను దోచుకుంటున్నారు. కార్మికులకు రావాల్సిన బట్టలు సబ్బులు నూనెలు ఇప్పటికీ అందలేదు. కౌన్సిలర్లు బిజెపి.కాంగ్రెస్ బిఆర్ఎ స్.మీ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని అనేకసార్లు చెప్పినారు ఇప్పటికైనా కౌన్సిలర్లు ఈ పత్రిక ప్రకటన ద్వారా మీ అందరికీ తెలియజేయునది ఏమనగా కార్మికులకు మీ పాలకవర్గం న్యాయం చేయాలని లేని పక్షంలో ఏడో తేదీ నుండి పనులు బంద్ చేసి మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన తెలియజేస్తామని ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గిరి కి చైర్మన్ మరియు పాలక వర్గానికి కమిషనర్ కి పట్టణ ప్రజలకు ముందుగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు కార్యదర్శి మహబూబ్ నాయకులు దీవెన శివరాజావ మధు ముత్యం విజయ్ సులోచన లక్ష్మి ఎర్రోళ్ల నరసవ్వ సావిత్రి శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లాలో జూదం (పేకాట) నిర్మూలనకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు

## 24/7 జూద నిర్వాహకులపై పోలీసుల నిఘా.. జూదం నిర్వహించే స్థావరాలపై ఆకస్మిక దాడులు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లాలో జూదం, పేకాట కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటూ జిల్లావ్యా ప్తంగా జూదం నిర్వహించే ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేస్తాయి. ముందస్తు సమాచారాన్ని సేకరిస్తూ ఎక్కడైనా జూదం, పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతాలకు చేరుకొని ఆకస్మిక దాడులు నిర్వహిస్తాయి. జూదం నిర్వాహకులు, పాల్గొనే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. కష్టపడకుండా తక్కువ సమయం లో అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో జూదం (పేకాట)కు అలవాటుపడు తున్న కొందరు తమ జీవితాలను, కుటుంబాల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని తెలిపారు. జూదంలో గెలిచి సులభంగా డబ్బు సంపాదించవచ్చనే భ్రమతో కష్టపడి సంపాదిం చిన సొమ్మును కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఈ వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. జూదం సంపాదనకు మార్గం కాదని, జీవితాలను చిన్నాభిన్నం చేసే వ్యసనమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు.ముఖ్యంగా యువత క్షణికమైన ఆశలకు, అత్యాశకు లోనై జూదానికి బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. జూదం(పేకాట) కేసుల్లో పట్టుబడి కేసులు నమోదైతే అవి పోలీసు రికార్డుల్లో నమోదవుతాయని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్పుడు జరిగే పోలీసు వెరిఫికేషన్‌లో గత కేసుల వివరాలు పరిశీలనకు వచ్చే అవకాశం ఉందని, తద్వారా ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడవచ్చని హెచ్చరించారు. కేసుల దర్యాప్తులో చట్టప్రకారం వేలిముద్రలు సేకరించి పోలీసు రికార్డుల్లో భద్రపరిచే అవకాశం ఉంటుందని తెలిపారు. క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని యువతకు సూచించారు.జిల్లాలో ఎక్కడైనా జూదం, పేకాట ఆడుతున్నా లేదా నిర్వహిస్తున్నా ఉపేక్షించేది లేదని, అటువంటి కార్యకలాపాలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో జూదం(పేకాట) నిర్వహిస్తున్నట్లు గుర్తించినా లేదా సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712686133 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచు తామని భరోసా ఇచ్చారు.జూదం, పేకాట నిర్మూలనలో ప్రజలు కూడా భాగస్వాములై పోలీసులకు సహకరించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ కుటుంబాలకు, సమాజానికి మంచి భవిష్యత్తును అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
జూదానికి దూరంగా ఉండండి.. కుటుంబాలను కాపాడుకోండి.. యువత బంగారు భవిష్యత్తును పదిలంగా ఉంచుకోండి.

# జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో కామారెడ్డి జిల్లా బృందం భాగస్వామ్యం కావడం గర్వకారణం

## జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 సందర్భంగా భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు, ఏక్తా దివస్ పరేడ్‌లో కామారెడ్డి జిల్లా నుంచి వెళ్లిన 19 మంది సభ్యుల బృందం పాల్గొని తిరిగి వచ్చింది. జాతీయ ఐక్యత, దేశ సమగ్రత, దేశభక్తి భావాలను చాటిచెప్పే ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమంలో జిల్లా బృందం భాగస్వామ్యం కావడం కామారెడ్డి జిల్లాకు గర్వకారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం బృంద సభ్యులు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ అరుదైన అవకాశాన్ని కల్పించి, తమను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ కి, జిల్లా ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన విశేష కృషి, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు, ప్రజలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. గుజరాత్‌లో నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి, వేడుకల్లో పాల్గొనడం ద్వారా దేశ వైవిధ్యం, ఐక్యత, సమగ్రతపై మరింత అవగాహన పెంపొందించుకునే గొప్ప అవకాశం లభించిందని తెలిపారు.
కామారెడ్డి జిల్లా నుంచి మొత్తం 19 మంది సభ్యులతో కూడిన బృందం ఈ పర్యటనలో పాల్గొనగా, బృందానికి నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్ వ్యవహరించారు. పర్యటనలో బృంద సభ్యుల సమన్వయం, కార్యక్రమాల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, పర్యటన విజయవంతం కావడానికి కృషి చేసిన నోడల్ అధికారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.బృంద సభ్యులు మాట్లాడుతూ.. గుజరాత్‌లో నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు, ఏక్తా దివస్ పరేడ్‌లో పాల్గొనడం తమ జీవితంలో మరిచిపోలేని మధురానుభూతిగా నిలిచిపోతుందని తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారం, ప్రోత్సాహం తమకు ఎంతో ఉత్సాహాన్నిచ్చాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్, బృంద సభ్యులు నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్. సంతోష్, ఏక నితిన్ గౌడ్, రోహిత్, ప్రభాస్, సాధన, రజిత, బి. సూరజ్, లక్ష్మి, దీప, రాధ, సుబ్బారావు, నరేందర్, లింగారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత అధికారులదే

**పత్తి ధరలు తగ్గడంపై విచారణ జరిపించాలి.**

**రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత మార్కెట్ అధికారులపై ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి పత్తి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ పత్తి ధరల విషయంలో ఇతర వ్యవసాయ మార్కెట్ లతో పోలిస్తే ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో తక్కువ ధరలు లభించడంపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఇక్కడ తక్కువ ధరలు లభించడానికి గల కారణాలపై విచారణ జరిపించాలన్నారు. మార్కెట్లో పారదర్శకమైన బహిరంగ వేలం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. పత్తి కొనుగోళ్లలో వ్యాపారుల మధ్య కుమ్మక్కు లేదా ధరల నియంత్రణ జరుగుతుందా అని అంశాన్ని పరిశీలించాలన్నారు. రైతుల పత్తికి సరైన ధర నిర్ణయించేలా వ్యాపారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. పత్తి నాణ్యత, తేమశాతం పేరుతో రైతులకు అన్యాయం జరగకుండా నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురువక పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గాయన్నారు. ఎకరాకు రావలసిన దిగుబడిలో భారీగా కోత పడటంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి సమయంలో పత్తికి సరైన ధర రాకపోవడం రైతులను మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద రెండవ మార్కెట్ అయిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ రైతుల చెమటకు తగిన ప్రతిఫలం అందించే కేంద్రంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షుడు చౌళ్ల రామారావు జిల్లా కార్యదర్శి సురాబు బాబురావు నాయకులు నాగుర్ల రాజీరు, భాషబోయిన కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రసిద్ధ శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించుకున్న

**ఆధ్యాత్మికవేత్త ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్**

**చాగంటి కోటేశ్వరరావు.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం ఆధ్యాత్మికవేత్త ప్రముఖ ప్రవచనకర్త డా॥ చాగంటి కోటేశ్వర రావు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కోటేశ్వర రావుకి ఆలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం ధర్మకర్తలు శ్రీయుతులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వర్రావు, కమటం వేణుగోపాల్, మాడిశెట్టి సతీష్, కల్లూరి పవన్ కుమార్, చిదురాల అంజనీదేవి, పేరాల శ్రీనివాస రావు, రమేష్ చంద్ భంగ్, డా॥ వాసవీ రెడ్డి మరియు ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభంతో, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ముందుగా గోకులంలో గోప్రదక్షిణ చేసి అనంతరం శ్రీ వల్లభ గణపతిని దర్శించిన తర్వాత అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామంపడపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించిన తదుపరి భక్తులను ఉద్దేశ్యించి తమ ప్రవచనం జరిపారు. ఈ సందర్భముగా శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని వారి ప్రవచనం వినుటకు అనేక మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీ పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపాలిటీపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేస్తు నిర్దిష్ట గడువులోగా విచారణ నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.

కామారెడ్డి మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, మున్సిపల్ పాలనలో పలు అవకతవకలు జరుగుతున్నాయని ఇటీవల పలు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పందించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరిని ఆదేశించారు.

ఈ విచారణలో భాగంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో చేపట్టిన టెండర్ల ప్రక్రియ, పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు, వారి హాజరు, వేతనాల చెల్లింపులు, సీసీ కెమెరాల ఏర్పాటు పనులు, వాటిలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యంపై వచ్చిన ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

అదేవిధంగా పట్టణ ప్రణాళికా విభాగం జారీ చేసిన నోటీసులు, వాటిపై తీసుకున్న తదుపరి చర్యలు, మున్సిపల్ కౌన్సిల్ నెలవారీ సమావేశాల నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల కోసం కొనుగోలు చేసిన ఇనుప సామగ్రి వినియోగం, అనంతరం వాటి విక్రయానికి సంబంధించిన వివరాలను విచారణలో పరిశీలించనున్నారు.

మున్సిపల్ వాహనాల నెలవారీ ఇంధన వినియోగం, వ్యాపార అనుమతుల జారీ, ఇంటి పన్ను మదింపు ప్రక్రియ తదితర అంశాలపైనా సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించనున్నారు.

ఆరోపణలు రుజువైతే బాధ్యులపై చర్యలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమ వసూళ్లు జరిగినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విచారణలో ఆరోపణలు రుజువైతే బాధ్యులైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు



తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ సేవల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ప్రజలను బెదిరింపులకు గురిచేసినా సంబంధిత ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఫిర్యాదులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించవచ్చని తెలిపారు.ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# బియ్యం వ్యాపార దుకాణాల్లో తనిఖీలు

**అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అదనపు కలెక్టర్ విక్టర్**

**రెండు కేసులు నమోదు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో బియ్యం ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారితో కలిసి పట్టణంలోని పలు హోల్‌సేల్, రిటైల్ బియ్యం వ్యాపార దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల సందర్భంగా బియ్యం ప్యాకెట్లపై తయారీదారు చిరునామా, వినియోగదారుల సేవా కేంద్రం ఫోన్ నంబరు ముద్రించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. నిబంధనల ఉల్లంఘనకు



సంబంధించి న్యాయ కొలతల శాస్త్రం (ప్యాకేజ్డ్ కమోడిటీస్) నిబంధనలు--2011లోని 6(1)(ఎ), 6(2) నిబంధనల ప్రకారం రెండు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేశారు.

కేసులు నమోదైన వ్యాపార సంస్థలు:

1.జై సంతోషిమాత కిరాణా, సుభాష్ రోడ్, కామారెడ్డి.

2.లక్ష్మీ సాయి కిరాణా, జేపీఎన్ రోడ్, కామారెడ్డి.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని హోల్‌సేల్, రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వం, సంబంధిత



అధికారులు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి బియ్యం విక్రయించరాదని స్పష్టం చేశారు. నిర్ణీత ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలకు బియ్యం న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, తనిఖీలకు వచ్చే అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్సే..

**బీజేపీ పాలకవర్గంపై బురదజల్లితే ఊరుకోం!**

**-- కార్పొరేటర్ సోమిడి వేణు ఆరోపణ**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త, బీఆర్ఎస్ పాలన అంతా అవినీతి, అక్రమాలు, భూకబ్జాల మయమని... ఎలాంటి ఆధారాలు లేకుండా బీజేపీ పాలకవర్గానికి అవినీతి మచ్చ పూయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని బీజేపీ కార్పొరేటర్లు బండారి వేణు, సోమిడి వేణు ప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు. కరీంనగర్‌లోని ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నగర అభివృద్ధి, ప్రజలకు పారదర్శకమైన సుపరిపాలన అందించడమే లక్ష్యంగా తమ పాలకవర్గానికి దిశానిర్దేశం చేస్తారన్నారు. పార్టీ అంతర్గత సమావేశాల్లో "అవినీతికి ఏమాత్రం ఆస్కారం ఇవ్వొద్దు" అని హెచ్చరిస్తూ చేసిన సాధారణ సూచనలను వక్రీకరించి చౌకబారు ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ నేతల దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొందరు కార్పొరేటర్లు అవినీతి, భూకబ్జాలు, దందాలకు పాల్పడి ప్రజలను భయాందోళనలకు గురిచేసిన చరిత్రను మరిచిపోయారా అని ప్రశ్నించారు. డబ్బుల కోసం కంపౌండ్ గోడలను, నివాస గృహాలను కూల్చే బుల్డోజర్ సంస్కృతిని పెంచి పోషించింది బీఆర్ఎస్ నాయకులు కాదా అని నిలదీశారు.బీఆర్ఎస్ హయాంలో అవినీతికి పాల్పడి జైలుకెళ్లిన నేతలను జైల్లో కలిసొచ్చి పరామర్శించడం, వారికి లీగల్ అడ్వైజరీ కమిటీలు నియమించి, లక్షల రూపాయల డబ్బులిచ్చి విదేశాలకు పంపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ నాయకుడిదని ధ్వజమెత్తారు.గతంలో నగరపాలక సంస్థ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పేరుతో అవినీతికి పాల్పడి నగరపాలక సంస్థను దోచుకుంది చల్ల హరిశంకర్ కాదా అని నిలదీశారు. అలాగే బిఆర్ఎస్ నేత రవీందర్ సింగ్ వ్యవహారమంతా నగర ప్రజానీకానికి తెలుసని , లోగడ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా , మున్సిపల్



షెటర్ విషయంలో ఆయన వ్యవహరించిన తీరు మరిచిపోయి మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రజలు బీఆర్ఎస్‌ను సింగిల్ డిజిట్‌కే పరిమితం చేసినా వారికి ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. నిజాయితీగా, పారదర్శకంగా పనిచేస్తున్న బీజేపీ పాలకవర్గంపై అనవసరంగా బురదజల్లితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు తాటి ప్రభావతి, దేశ శిల్ప వేదం, పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్, బండ రమణ రెడ్డి ప్రకాష్, వంగల పవన్, మేకల వెంకటేష్, భూపతి రవీందర్, కేఏపీపీ చంద్ర, కన్న కృష్ణ, కర్రె పద్మ అనిల్, కొంపల్లి రమణ, తోట అనిల్, మాసం గణేష్, సత్యం, గొట్టముక్కల రమణ, గాజా శివరాం, ముజీబ్, నందు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో పత్తి ధర తగ్గుముఖం

**దిక్కుతోచని స్థితిలో పత్తి రైతులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో క్రమక్రమంగా తగ్గుతున్న పత్తి ధర.గత నెల9500 రూపాయల ధర పలికిన పత్తి.నేడు 8790 రూపాయలకు తగ్గిన ధర.మార్కెట్లో పత్తి అమ్మకం పెరుగుతున్న నేపథ్యంలో వ్యాపారులు ధరలు తగ్గిస్తున్నారని



రైతుల ఆవేదన.గతవారం క్రితం వరకు మార్కెట్కు 2000 బస్తాలకు మించి అమ్మకాలకు రాని పత్తి




నేడు సుమారు 4000 బస్తాల పత్తిని అమ్మకాల నిమిత్తం మార్కెట్కు తీసుకు వచ్చిన రైతులు.

## బాచారం ఉర్సు వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



పాపన్నపేట, నవంబర్ 3 : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం బాచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉర్సు వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పవిత్ర దుర్గయ్య ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించిన పద్మాదేవేందర్‌రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఏజుదానిహుస్సేన్, కూతుబుహుస్సేన్, జాకీర్ అధ్వర్యంలో నిర్వహించిన ఉర్సు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఉర్సు వేడుకలు భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మతసామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని చాటిచెబుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉర్సు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, సర్పంచులు కాశీనాథ్‌రావు, సురేష్, దశరథ్, మాజీ సర్పంచులు గురుమూర్తి, లింగారెడ్డి, మల్లేశం, శ్రీనాథ్, సంగప్ప, నాయకులు సీహెచ్. భిక్షపతి, దుర్గయ్య, పోలీస్ లక్ష్మణ్,రాము, జానకి బాలు, జెట్టిగారి కృష్ణ, చారి,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, సోహెల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించకుండా పనులెలా చేపడతారు?

ఊట్కూర్, నవంబర్ 03 :మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని దంతంపల్లి శివారులో రాఘవ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ కెనాల్ నిర్మాణ పనులను బాధిత రైతులు అడ్డుకున్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండానే పనులు ఎలా చేపడతారని అధికారులను నిలదీశారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు పనుల ప్రదేశానికి చేరుకుని ఆందోళనకు దిగారు.ఊట్కూరు పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే గ్రామానికి ముంపు ప్రమాదం పొంచి ఉందని, ఈ నేపథ్యంలో ఊట్కూరు గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని రైతులు డిమాండ్ చేశారు.భూములు కోల్పోతున్న రైతులకు పరిహారంతో పాటు పొలాల్లోని చెట్లు,

సాగునీటి పైపులైన్లు, బోరుబావులు, కంచెలకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే నిర్మాణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. రైతులు, బీఆర్ఎస్ నాయకుల ఆందోళనతో దాదాపు రెండు గంటలకు పైగా పనులు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అశోక్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

# వరంగల్ నగర అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్ లపై సమీక్ష.

**డిపిఆర్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియజేసిన.**

**హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసి ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించి వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ - వీశీనఖూ) జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా మంగళవారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ నగరానికి సంబంధించి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు, ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధి, వరంగల్ బస్ స్టేషన్, హనుమకొండ చౌరస్తా అభివృద్ధి, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల డీపీఆర్‌లపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి ప్రాజెక్టులకు సంబంధించి సమగ్ర వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో భవిష్యత్తులో వరదలను నివారించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం ఎంతో అవసరమని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే తయారు చేశామని, ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని వివరించారు. అదేవిధంగా ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధికి, హనుమకొండ చౌరస్తా, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కు సంబంధించిన ప్రాజెక్టుల డీపీఆర్‌ల ను కూడా తయారు చేసి సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. వరంగల్ నగరానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనుల ప్రాజెక్ట్ ల డీపీఆర్‌ల పట్ల కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న.**

**మడికొండ, మెట్టుగుట్ట, ఇందిరానగర్ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన**

**ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి**

**పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై జరిమానాలు**

**అనధికారిక ఫ్లెక్సీలు, బ్యానర్లు, బిల్‌బోర్డులను తక్షణమే తొలగించాలి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి గ్రేటర్ వరంగల్ పరిధిలోని మడికొండ, మెట్టుగుట్ట, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి మంచినీటి పైప్‌లైన్లు, నీటి సరఫరా వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ, వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ముందుగా మడికొండలోని బాలాజీనగర్ వాటర్ ట్యాంక్ నుంచి మెట్టుగుట్ట వరకు ఏర్పాటు చేసిన మంచినీటి పైప్‌లైన్‌ను పరిశీలించి, నీటి సరఫరా వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా మంచినీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. మడికొండ ప్రాంతంలోని వివిధ కాలనీలలో నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించి, పనుల నాణ్యతను పరిశీలించారు.అనంతరం ఇందిరమ్మ కాలనీ సమీపంలోని స్మశానవాటికను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం మడికొండ, రాంపూర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని, స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ సక్రమంగా కొనసాగుతున్నదీ లేనిదీ శానిటరీ జవాన్లు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించడం, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించడం వంటి లోపాలు గుర్తించిన పక్షంలో బాధ్యులైన సిబ్బందిపై జరిమానాలు విధించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు.నగర పరిధిలో ఎక్కడా అనుమతులు లేని బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన అనధికారిక ప్రకటనల బోర్డులు, ఫ్లెక్సీలు, బ్యానర్లను తక్షణమే తొలగించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించాలని అధికారులకు స్పష్టం చేశారు.నగరాభివృద్ధి పనుల అమలుతో పాటు ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం అధికారుల ప్రధాన బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజారెడ్డి, ఇంజనీర్ రవికుమార్, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే డబుల్ బెడ్ రూమ్...



నక్కలన్నీ ఒకటైనట్లు మండలంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొందరు మాజీ, తాజా నాయకులు, పవిత్రమైన వృత్తిలో ఉన్నవారు కొందరు, రేషన్ షాప్ నిర్వాహకులు కొందరు ఇలా అవినీతి పరులంతా ఒకటే బృందంగా కలిసి ధమాకా కొట్టారు. అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించడం కోసం నేరుగా తహసిల్దార్ తో ఫైరవీలు చేయడం, కొందరు నిజమైన అర్హుల నుండి సైతం అందినకాడికి దండుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. 307 ఇండ్లకు సంబంధించి మండలంలో ఉన్న 24 వార్డులకు ఒక్క వార్డుకు ఇద్దరు చొప్పున కాంగ్రెస్ పార్టీ వారికి అందులో పేద కుటుంబాలకు చెందిన వారికి మొత్తంగా 48 మందికి ఇండ్లు ఇవ్వాలని మంత్రి గడ్డం వివేకానంద ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాంటి 48 మందిలో వాస్తవానికి కొందరు అత్యంత నిరుపేదలు ఇల్లు లేకుండా అద్దె ఇంట్లో ఉంటున్న వారిపట్ల మానవీయ కోణం ప్రదర్శించిన మంత్రి నిర్ణయాన్ని పట్టణ ప్రజలు స్వాగతించడం కనిపిస్తున్న తరుణంలో మరికొందరు సంపన్నులు, ధనవంతులకు కేటాయించడం పట్ల గడ్డం వారిపై విమర్శలు ఆరోపణలు లేకపోలేదు. మిగిలిన 259 ఇండ్లలో సుమారు 180 ఇండ్లను లక్కీ డ్రాకు ముందే ఈ ముఠా అమ్మకాలు చేసినట్లు మూడు అంతస్తుల్లో నిర్మించిన ఇండ్లకు అంతస్తుకో రేట్ చొప్పున 80000 నుండి 150000 వేల వసూలు చేసినట్లు తెలుస్తోంది. సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా దోచుకున్న ముఠా వ్యవహారం పై యావత్ మందమర్రి ప్రజానీకం ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుంది. పేదరికం అనేది మనిషి గుణానికి సంబంధించిన లోపం కాదని సరైన అవకాశాలు లేకపోవడం మాత్రమేనని పేదరికాన్ని పాలకులు, అధికారులు జాలి చూపించి మార్చలేరని వారికి ఆశ్రయం, అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన మార్పు వస్తుందని. అర్హులకు జరిగిన అన్యాయం కోట్ల రూపాయల అక్రమ ఆస్తుల వ్యవహారమో లేక అవకతవకలు మాత్రమే కాదని ఇది సమూలంగా పేద కుటుంబాల అణచివేత, వందలాది కుటుంబాలను పాతాళానికి తొక్కడం లాంటిదని మాటలు ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రాలో అధికారులు, ముఠా కలిసి చేసిన పాపం మంత్రి, ఎంపీకి శాపంగా మారుతుందని జోస్యం చెబుతు పట్టణంలో చిరిగిన ప్రచార ఫ్లెక్స్ ల గురించి మాట్లాడే మంత్రి ఓట్లు వేసిన ప్రజలకు కొందరి వల్ల జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడటం మండిపడుతున్నారు.

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బీజం..**

---

మందమర్రి పట్టణంలోని పాలచెట్టు కేకే,5 బంగ్లాస్ నడుమ 21 ఎకరాల్లో ముప్పై కోట్ల రూపాయల నిధులతో 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 1.10.2023 సంవత్సరంలో మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ విఠల్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ శర్మలు ప్రారంభోత్సవం చేస్తారు. 2018లో చెన్నూరు శ్యాసనసభ్యుడికి గెలుపొందిన బాల్క సుమన్ నాడు డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి బీజం వేశారు. సొంత ఇళ్ల పై నిరుపేదలు పెట్టుకున్న ఆశలకు తోడు బాల్క ప్రత్యేక దృష్టి నిరంతర పర్యవేక్షణతో ఇళ్ల నిర్మాణం వేగం పుంజుకోవడంతో అర్హులు ఎంతో నమ్మకంతో ఎదురుచూశారు. ఇప్పటికీ అక్కడ కనీస సదుపాయాలు లేకపోయినా యుద్ధప్రాతిపదికన లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించి అర్హులైన వారికి తీరని అన్యాయం చేయటం ప్రజలను కాపాడాల్సిన అధికారులే అన్యాయం చేయడం ప్రభుత్వానికి ఓ కళంకం. ఎంతో నమ్మకం పెట్టుకున్న ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని అత్యంత బలమైన ఆధారాలు ఉన్న అర్హులకు న్యాయం చేయాలని మాట్లాడే ఏ రాజకీయ పార్టీ నాయకుడు రాకపోవడం పట్ల ప్రజల విశ్వాసం సన్నగిలుతున్నట్లు కనిపిస్తుంది.

**తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ వివరణ...**

---

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ వివరణ. అర్హులకు తీరని అన్యాయం జరిగిందని అవసరమైన విచారణ జరిపించాలి అంటే ఇండ్లు రాని వారు వచ్చి తనకు ఫిర్యాదు చేయాలని లేదా తన చెవిలో చెప్పితే విచారణ జరిపిస్తామని అన్నారు. ఇప్పటికే ముగ్గురు వ్యక్తులు తనకు చెవిలో చెప్పారని ముప్పై మందికి పైగా అనర్హులను గుర్తించినట్లు తెలిపారు. మూడు విభాగాల వారీగా ఇప్పటికే అధికారులు విచారణ చేసిన





అనర్హుల పేర్లు ఎలా వచ్చాయో అంటే కొన్ని పొరపాట్లు జరిగాయి అని మళ్ళీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తుందని అందుకోసం ల్యాండ్ చూస్తున్నట్లు నింపాదిగా వివరణ ఇచ్చారు.




# సూచీలకు భారీ నష్టాలు..

## సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే..

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం దేశీయ సూచీలకు ప్రతికూలంగా మారింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 4.3 శాతం పెరిగి 105 డాలర్లు చేరుకుంది. మరోవైపు శుక్రవారం విదేశీ మదుపర్లు రూ.4110 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు.

సూచీలకు భారీ నష్టాలు.. సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్.. కారణాలు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం దేశీయ సూచీలకు ప్రతికూలంగా మారింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 4.3 శాతం పెరిగి 105 డాలర్లు చేరుకుంది. మరోవైపు శుక్రవారం విదేశీ మదుపర్లు రూ.4110 కోట్ల విలువైన

షేర్లను అమ్మేశారు. విదేశీ మదుపర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం కూడా సూచీల నష్టాలకు కారణంగా మారింది పశ్చిమాసియలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీ తాజాగా పొదుపు చర్యల గురించి చేసిన వ్యాఖ్యలు కూడా సూచీలను కిందకు లాగాయి. అలాగే ఇరాన్-అమెరికా మధ్య తాజా శాంతి చర్చలు కూడా ఫలించకపోవడం ప్రతికూలంగా మారింది. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (95.31) మరింతగా పతనమైంది. ఇన్ని ప్రతికూలతల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి.

# ఆకలిని అదుపులో ఉంచుకోవాలా..

## లేదా వెంటనే ఏదైనా తినాలా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?



ఎబఅస్త్రవతీ । ఆకలిగా అనిపిస్తే వెంటనే ఏదైనా తినాలనే భావన చాలా మందిలో ఉంటుంది. మరోవైపు, బరువు తగ్గాలంటే ఆకలిని అదుపులో పెట్టుకోవాలని కూడా చాలామంది అనుకుంటారు. అయితే ఆకలిని అణచిపెట్టడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. శరీరం ఇచ్చే ఆకలి సంకేతాలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం అని వారు సూచిస్తున్నారు. ఆకలిని పూర్తిగా నియంత్రి చాలనే ప్రయత్నం చేస్తే, అది శరీరంలోని సహజ జీవక్రియలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరిస్తున్నారు. రోజంతా ఆకలి వేయకపోవడం ఆరోగ్య సూచిక కాదని, అది శరీరంతో ఉన్న అనుబంధం తగ్గిపోవడమే అని వారు పేర్కొంటున్నారు. ఆకలి అనేది బలహీనత కాదని, అది జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తోందనే సంకేతమని వివరిస్తున్నారు.


సహజంగా జరిగే క్రియలే..

ఆహారం తినడం, జీర్ణం కావడం, పోషకాలు శరీరానికి చేరడం, మళ్లీ ఆకలి వేయడం, ఇవన్నీ శరీరంలో సహజంగా జరిగే ప్రక్రియలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే ఆకలిని తరచూ నిరోధించడం వల్ల ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం, ఆహారపు అలవాట్లు అసమతుల్యంగా మారడం వంటి సమస్యలు తలెత్తుతాయని, శరీరం ఇచ్చే ఆకలి సంకేతాన్ని కూడా గుర్తించాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం అల్పాహారం మానేయడం వల్ల శరీరం సహజ ఆకలి సంకేతాలను కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆకలి అనేది ఘ్రెలిన్ లెప్టిన్ ఇన్సులిన్, శరీర బయోలాజికల్ క్లాక్ అయిన సర్కేడియన్ రిథమ్ ద్వారా నియంత్రణలో ఉంటుంది. తరచూ ఏదో ఒకటి తినడం, భోజనాలను మానేయడం లేదా ఆకలి వచ్చినా పట్టించుకోకపోవడం వల్ల ఈ వ్యవస్థ అసమతుల్యంగా మారుతుందని వివరించారు. దాంతో ఎక్కువగా తినాలనిపించడం, శరీరంలో శక్తి అస్థిరంగా ఉండటం, తర్వాత ఎక్కువగా తినే అలవాటు పెరగడం వంటి సమస్యలు రావచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

ఈ సూచనలు పాటించాలి..

అసమయ భోజనం, ఆకలి సంకేతాలను నిరోధించడం వల్ల మెటబాలిజం దెబ్బతింటుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే భోజన సమయాల్లో క్రమబద్ధత లేకపోతే గ్లూకోజ్ మెటబాలిజం, కొవ్వు నిల్వలు, హార్మోన్ల సమతుల్యతపై ప్రభావం పడుతుంది. ఆరోగ్యకరమైన మెటబాలిజం అంటే ఆకలిని తొలగించడం కాదని, సరైన సమయానికి ఆకలి అయ్యేలా చేయడమేనని నిపుణులు చెబుతున్నారు. అందుకోసం భోజనాల మధ్య తగిన విరామం ఇవ్వడం, తరచూ చిరుతిండ్లు తినకపోవడం, ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. అలాగే విసుగు వల్ల కలిగే ఆకలి, నిజమైన శారీరక ఆకలి మధ్య తేడాను గుర్తించుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇక ఆకలిని అణచిపెట్టకుండా దానిని అర్థం చేసుకోవడం నేర్చుకోవాలని సూచిస్తున్నారు.

# శరీర భంగిమ మెరుగుపడాలన్నా, వెన్ను దృఢంగా మారాలన్నా ఈ ఆసనాలు వేయండి..



శరీర భంగిమ (గ్రాశీర్బతీవ) సరిగ్గా ఉండటం అంటే అందంగా ఉండడం కాదు, శరీర ఆరోగ్యం సరిగ్గా ఉండడం. ప్రస్తుతం ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చోవడం, మొబైల్ ఫోన్ వినియోగం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామందిలో వంగిన భంగిమ, మెడ నొప్పి, వెన్ననొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అయితే కొన్ని సరళమైన వ్యాయామాలను ప్రతిరోజూ చేయడం ద్వారా ఈ సమస్యలను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా వెన్నెముక, భుజాలు, మెడ, కోర్ మసిల్స్‌ను బలపరిచే వ్యాయామాలు శరీర భంగిమను మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీర భంగిమను బలపరిచే వ్యాయామాల గురించి వారు వివరిస్తున్నారు.

చైల్డ్ పోజ్, క్యాట్-కౌ స్ట్రెచ్..

శరీర భంగిమను బలపరిచే వ్యాయామాల్లో చైల్డ్ పోజ్ (జష్ణఅశ్రీఎ్రశీంవ) అనే యోగా ఆసనం ఒకటి. ఇది వెన్నెముక, నడుము, హిప్స్‌కు మంచి స్ట్రెచ్‌ను అందిస్తుంది. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వెన్నుపైన ఏర్పడే ఒత్తిడిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. చేతులు, మోకాళ్లపై నిలబడి, నెమ్మదిగా నడుమును మడమల వైపు తీసుకెళ్లాలి. చేతులను ముందుకు చాపి, నుదిటిని నేలపై ఉంచి లోతుగా శ్వాస తీసుకోవాలి. 20 నుంచి 30 సెకన్ల పాటు ఈ స్థితిలో ఉండటం వల్ల శరీరం రిలాక్స్ అవుతుంది. క్యాట్-కౌ స్ట్రెచ్ (జష్-జశీష కౌతీవ్ఎష్ట్ర) వెన్నెముకకు చలనం కలిగించి గట్టిపడిన కండరాలను సడలించే వ్యాయామం. చేతులు, మోకాళ్లపై నిలబడి శ్వాస తీసుకుంటూ వెన్నును లోపలికి వంచాలి. తర్వాత శ్వాస వదులుతూ వెన్నును బయటకు గుండ్రంగా మడవాలి. ఇలా 10 నుంచి 15 సార్లు చేయడం వల్ల వెన్నెముక కదలిక మెరుగుపడుతుంది. శరీర భంగిమ సరిగా ఉండేందుకు సహాయపడుతుంది.ప్లాంక్ వ్యాయామం కోర్ మసిల్స్, భుజాలు, నడుమును బలపరుస్తుంది. మోచేతులను నేలపై ఉంచి, శరీరాన్ని తల నుంచి కాళ్ల వరకు నిటారుగా ఉంచాలి. పొట్టను లోపలికి లాగి 20 నుంచి 60 సెకన్ల వరకు ఈ స్థితిలో ఉండాలి. ఈ వ్యాయామం శరీరానికి స్థిరత్వాన్ని ఇచ్చి ముందుకు వంగే అలవాటును తగ్గిస్తుంది. గ్లూట్ బ్రిడ్జ్ (+శ్రీబ్వ దీతీఅనస్త్రవ) నడుము, తొడలు, వెనుక భాగంలోని కండరాలను బలపరచడంలో ఉపయోగపడుతుంది. నేలపై వెల్లకిలా పడుకుని మోకాళ్లను మడవాలి. తర్వాత నడుమును పైకి ఎత్తి భుజాల నుంచి మోకాళ్ల వరకు ఒక సూటి రేఖలా ఉంచాలి. రెండు సెకన్ల పాటు అలాగే ఉంచి మెల్లగా కిందికి తీసుకురావాలి. రోజుకు 10 నుంచి 15 సార్లు చేయడం వల్ల నడుముకు మంచి మద్దతు లభిస్తుంది.

చిన్ టక్, వాల్ ఏంజెల్స్..

చిన్ టక్ వ్యాయామం మొబైల్ లేదా కంప్యూటర్‌ను ఎక్కువసేపు చూడడం వల్ల వచ్చే ఫార్వర్డ్ హెడ్ పోశ్చర్‌ను సరిచేయడంలో ఉపయోగపడుతుంది. నిటారుగా కూర్చొని లేదా నిలబడి, తలను పైకి లేదా కిందికి వంచకుండా వెనక్కి లాగాలి. ఇలా చేయడం వల్ల మెడ వెనుక భాగంలో స్వల్పమైన స్ట్రెచ్ అనిపిస్తుంది. 5 నుంచి 10 సెకన్ల పాటు ఈ స్థితిలో ఉండి 10 నుంచి 15 సార్లు పునరావృతం చేయాలి. వాల్ ఏంజెల్స్ (జ్ఞిశ్రీశ్రీ ూఅస్త్రవశ్రీం) వ్యాయామం భుజాల కదలికను మెరుగుపరచి ఛాతిని తెరుచుకునేలా చేస్తుంది. గోడకు వెన్ను ఆనించి నిలబడి చేతులను ఔ ఆకారంలో ఉంచాలి. తర్వాత మెల్లగా చేతులను పైకి తీసుకెళ్లి ఆకారంలోకి మార్చాలి.

# కోట్లకు పడగలెత్తిన ఓపెన్ ఏఐ ఉద్యోగులు!




కృత్రిమ మేధ రంగంలోని కొందరు ఉద్యోగులు అసాధారణ స్థాయిలో మిలియనీర్లుగా మారిన వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఓపెన్ ఏఐ సంస్థకు చెందిన పలువురు ప్రస్తుత, మాజీ ఉద్యోగులు ఒక్క రోజులో 6.6 బిలియన్ డాలర్ల విలువైన సంస్థ షేర్లను సెకండరీ మార్కెట్‌లో విక్రయించి భారీగా సొమ్ము చేసుకున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గతేడాది అక్టోబర్‌లో పలువురు సంస్థ అనుమతితో షేర్లను విక్రయించినట్టు సమాచారం. ఈ లావాదేవీల్లో ఓపెన్ ఏఐ మార్కెట్ విలువ 400 బిలియన్ డాలర్లుగా తేలింది.

ధోనీ ఇచ్చిన ఆ సలహానే నా ఇన్నింగ్స్‌కు కారణం: ఉర్విల్ పటేల్‌సిలికాన్ వ్యాలీలో ఇదో అత్యంత అసాధారణ ఘటన అని కూడా పరిశీలకులు చెబుతున్నారు. సంస్థ స్టాక్ మార్కెట్‌లోకి కాలుపెట్టకమునుపే ఉద్యోగులకు వ్యక్తిగత స్థాయిలో ఇంతటి సంపద సమకూరడం అరుదైన విషయమని అంటున్నారు. మీడియా కథనాల ప్రకారం, ఒక్కొక్కరు తమ వద్ద ఉన్న షేర్లను 30 మిలియన్ డాలర్ల విలువ వరకూ విక్రయించేందుకు అనుమతి లభించిందని తెలుస్తోంది. దాదాపు 75 మంది ఉద్యోగులు ఈ గరిష్ఠ పరిమితి వరకూ షేర్లను విక్రయించి భారీగా సంపదను సొంతం చేసుకున్నారు. ఈ సొమ్ములో కొంత మొత్తాన్ని వారు పన్ను ప్రయోజనాలు కల్పించే లాభాపేక్ష రహిత ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్టు కూడా వెలుగులోకి వచ్చింది.

ఓపెన్ ఏఐ సంస్థ ప్రారంభమయ్యాక తొలినాళ్లల్లో చేరిన అనేక మంది ఈ ఆఫర్‌ను వినియోగించుకున్నారు. ఓపెన్ ఏఐ మార్కెట్ విలువ పెరగడంతో ఉద్యోగుల స్టాక్ గ్రాంట్స్ విలువ కూడా అంతే మొత్తంలో పెరిగింది. మీడియా కథనాల ప్రకారం, ఓపెన్ ఏఐ సుమారు ఏడేళ్ల క్రితం ఉద్యోగులకు ఈక్విటీ షేర్లను కేటాయించడం ప్రారంభించింది. ఆ సమయంలో వీటిని దక్కించుకున్న వారి వాటా విలువ 100 రేట్ల మేర పెరిగినట్టు సమాచారం. సెకండరీ మార్కెట్‌లో షేర్ల విక్రయానికి సంబంధించి ఒక్కో ట్రాన్సాక్షన్‌పై 10 మిలియన్ డాలర్ల పరిమితిని ఓపెన్ ఏఐ గతంలో విధించింది. ఉండటంతో ఈ పరిమితిని 30 మిలియన్ డాలర్లకు పెంచింది.

# బరువు తగ్గించడంలో సబ్జా గింజలు లేదా చియా విత్తనాలు.. ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?



బరువు తగ్గాలని ప్రయత్నించే వారు ఇటీవల ఎక్కువగా చియా గింజలు, సబ్జా గింజలను ఆహారంలో చేర్చుకుంటున్నారు. నీటిలో నానబెట్టినప్పుడు రెండూ ఒకేలా కనిపించినప్పటికీ, వీటి ప్రయోజనాలు కొంత భిన్నంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వును తగ్గించడంలో ఈ రెండు గింజలు వేర్వేరు విధాలుగా పనిచేస్తాయని వివరిస్తున్నారు. అయితే ఇవి నేరుగా కొవ్వును కరిగించవని, సరైన ఆహారం, వ్యాయామంతో కలిపి తీసుకున్నప్పుడు మాత్రమే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. చియా గింజల్లో సొల్యూబుల్ ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారి జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. దీంతో ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటానికి సహాయపడతాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం బరువు నియంత్రణలో సహాయపడుతుందని పరిశోధనలు కూడా సూచిస్తున్నాయి. చియా గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నడుము చుట్టుకొలత కొంతవరకు తగ్గే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.


ూ× అఅ ంజూశీతీం జఅఽవశీ 2 గింజల ప్రభావం..

అయితే చియా గింజల ప్రభావం నెమ్మదిగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా సమతుల ఆహారం, వ్యాయామంతో కలిపి తీసుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయని సూచిస్తున్నారు. కేవలం చియా గింజల వల్ల మాత్రమే బరువు తగ్గిపోదని స్పష్టం చేస్తున్నారు. సబ్జా గింజలు లేదా బేసిల్ సీడ్స్‌లో కూడా ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి నీటిలో చాలా వేగంగా జెల్ లా మారుతాయి. దీంతో కడుపు నిండిన భావన త్వరగా కలుగుతుంది. ఇది ఎక్కువగా తినే అలవాటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే అసిడిటీ, కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సబ్జా గింజలు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. చాలామంది పొట్ట ఉబ్బరాన్ని కూడా పొట్ట కొవ్వుగా భావిస్తారని, ఇలాంటి సందర్భాల్లో సబ్జా గింజలు తక్షణ ఉపశమనం ఇస్తాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. అయితే ఇవి నేరుగా కొవ్వును కరిగించవని, ఆకలి నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుదల ద్వారా బరువు నియంత్రణకు సహాయపడతాయని చెబుతున్నారు.

ఏవి ఉత్తమం..

నిపుణుల ప్రకారం చియా గింజలు దీర్ఘకాలిక బరువు నియంత్రణ, మెటబాలిజం మెరుగుదల కోసం ఉపయోగపడితే, సబ్జా గింజలు తక్షణ ఆకలి నియంత్రణ, జీర్ణక్రియ సౌకర్యం కోసం ఎక్కువగా సహాయపడతాయి. అందుకే చాలా మంది పోషకాహార నిపుణులు ఈ రెండింటినీ మారుస్తూ తీసుకోవాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా ఈ గింజలను ఉపయోగించే విధానం కూడా ముఖ్యమని చెబుతున్నారు. ఒకటి లేదా రెండు టీస్పూన్ల గింజలను నీటిలో నానబెట్టి తీసుకోవాలి. నిమ్మరసం, స్మూతీలు, పెరుగులో కలిపి తీసుకోవచ్చు. అయితే ఎప్పుడూ పొడిగా తినకూడదని హెచ్చరిస్తున్నారు. అలాగే ఇవి భోజనానికి ప్రత్యామ్నాయం కాదని, సమతుల ఆహారంలో భాగంగా మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. సబ్జా గింజలు, చియా గింజలు రెండూ ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలే. కానీ పొట్ట కొవ్వు తగ్గించడంలో వీటి ప్రభావం జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామంపై కూడా ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తేనే మంచి ఫలితాలు కనిపిస్తాయని వారు సూచిస్తున్నారు.

# కాస్ట్యూమ్ తో కాదు కాస్ట్ తో ఆశ్చర్యపరిచిన కరీనాకపూర్!



యాక్సెసరీస్ విషయానికి వస్తే.. షర్ట్, ఫ్యాంట్ ను కలుపుతూ నడుముకు ధరించిన డిజైనర్ ఎరుపు రంగు లెదర్ బెల్ట్ ధర సుమారుగా రూ.34,000 ఉంటుందని సమాచారం. ఔ: మ్ఞిన్ష్ట్రబ =వనఎఎ। 3 చీ.శీజ 2026 3:05ఖావీ.న్ష్ట్రుతీవ: కాస్ట్యూమ్ తో కాదు కాస్ట్ తో ఆశ్చర్యపరిచిన కరీనాకపూర్! ఇటీవల కాలంలో హీరోయిన్స్ ఎప్పటికప్పుడు తమ అందంతోనే కాదు కాస్ట్యూమ్స్ తో కూడా అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే అందం, అభినయంతో, కాస్ట్యూమ్స్ తో కాకుండా ఆ కాస్ట్యూమ్ ధరలతో అందరినీ ఆశ్చర్యపరిచింది బాలీవుడ్ బ్యూటీ కరీనాకపూర్.. విలక్షణమైన నటనతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. నేరుగా తెలుగులో ఒక్క సినిమాలో కూడా నటించకపోయినా.. తన చిత్రాలను తెలుగులో డబ్బింగ్ చేసి ఇటు సౌత్ఆడియన్స్ ని కూడా బాగా ఆకట్టుకుంది. అలా పాన్ ఇండియా స్టార్ గా దూసుకుపోతున్న ఈమె.. తాజాగా మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే తాజాగా ఈమె ధరించిన ఔట్ఫిట్ విషయానికి వస్తే.. స్టైలిష్ గా, ట్రెండింగ్ గా కనిపించినప్పటికీ.. దాని ధర తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. మరి కరీనాకపూర్ తాజాగా ధరించిన దుస్తులు, యాక్సెసరీస్ వివరాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పవర్ డ్రెస్సింగ్ కు సరికొత్త నిర్వచనం చూపించిన కరీనాకపూర్.. పైస్లీ ప్రింట్ సిల్క్ షర్టు ధరించింది. ఇక దీని ధర అంచనా ప్రకారం సుమారుగా రూ.28,500 వరకూ ఉంటుంది. బాటమ్ లో బ్లాక్ లూజ్ ప్యాంట్ ధరించింది.ఇక దీని ధర సుమారుగా రూ.32,000 వరకు ఉంటుందని సమాచారం. ూూఒజవతీఅంవఎవల్ యాక్సెసరీస్ విషయానికి వస్తే.. షర్ట్, ఫ్యాంట్ ను కలుపుతూ నడుముకు ధరించిన డిజైనర్ ఎరుపు రంగు లెదర్ బెల్ట్ ధర సుమారుగా రూ.34,000 ఉంటుందని సమాచారం. అలాగే తన స్టైలిష్ లుక్కును మరింత అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఈమె చేతిలో పట్టుకున్న ఎరుపు రంగు లెదర్ పర్సు ధర సుమారుగా రూ.48,000 ఉంటుందని అంచనా. అలాగే ఈమె ధరించిన హై హీల్స్ చెప్పుల ధర ఏకంగా రూ .72,000 వరకు ఉంటుందని ఫ్యాషన్ ప్రియులు చెబుతున్నారు. కరీనాకపూర్ ధరించిన ఆభరణాల విషయానికి వస్తే.. బంగారు చెవి పోగులు ధరించిన ఈమె.. వీటి ధర ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువను బట్టి రూ.2,25,000 అని అంచనా.

## సినిమా న్యూస్

### గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్ మహేశ్ బాబు.. ‘టేక్‌డౌన్: జెనెసిస్’తో కొత్త ప్రయాణం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టారు. ఇప్పటివరకు వెండితెరపై తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన.. ఇప్పుడు గేమింగ్ పరిశ్రమలోనూ తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. ముంబైకి చెందిన ప్రముఖ ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ షార్ట్ గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా చేరారు. ఈ భాగస్వామ్యంతో మహేశ్ బాబు వ్యాపార ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయం మొదలైంది. సినిమాలతో పాటు వ్యాపార రంగాలపైనా ఆసక్తి చూపించే మహేశ్ బాబు.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గేమింగ్ పరిశ్రమలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా గేమింగ్ రంగంలో తన ఉనికిని చాటుకోవాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.మహేశ్ బాబు పెట్టుబడిదారుగా చేరిన షార్ట్ గన్ గేమ్స్ సంస్థ ‘టేక్‌డౌన్: జెనెసిస్’ పేరుతో ఓ యాక్షన్ అడ్వెంచర్ గేమ్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ గేమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రస్తుతం వెల్లడికాలేదు. గేమ్ కథాంశం, ప్రత్యేకతలు, ఏయే వేదికల్లో అందుబాటులోకి వస్తుంది, విడుదల తేదీ వంటి అంశాలపై సంస్థ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అలాగే ఈ సంస్థలో మహేశ్ బాబు ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టారనే వివరాలను కూడా వెల్లడించలేదు. ఆయన ఈ ప్రాజెక్టులో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా భాగస్వామ్యం కావడం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం.



## తెరపై గ్లామర్ క్వీన్..తెరవెనుక మాత్రం కంప్లీట్ హోమ్‌బాడీ!



లైమ్‌లైట్‌లో జీవించడమే వారి నిత్య జీవితం అనుకుంటారు. కానీ ఇందుకు పూర్తి విరుద్ధంగా తెరవెనుక నిశ్శబ్దమైన, సిగ్గరి స్వభావం కలిగిన సాధారణ వ్యక్తి దాగుంటాడని చాలా మందికి తెలియదు. బాలీవుడ్ గ్లామర్ క్వీన్‌గా పేరు తెచ్చుకున్న దిశ పటాని తన గురించి తాను చెబుతూ ప్రజలు తన గ్లామరస్ రూపాన్ని చూసి ఆశ్చర్యపోతుంటారని.. కానీ నిజ జీవితంలో తాను ఒక పూర్తి స్థాయి హోమ్‌బాడీ అని చెప్పడం విశేషం. కెమెరా ముందుకొస్తే చాలు తనలోని అద్భుతమైన నటి బయటకు వస్తుంది కానీ పబ్లిక్ ఈవెంట్లలో మాట్లాడాలంటే ఇప్పటికీ చిన్ననాటి సిగ్గు అలాగే ఉంటుందని పలు సందర్భాల్లో పేర్కొన్నారు.

## మెగా ఫ్యామిలీలో పెళ్లి సందడి..

ూూఅ ణబతీస్ట్రు ఎవయ । మెగా కుటుంబంలో మరోసారి పెళ్లి వేడుకల సందడి మొదలుకానుందా? సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారా? ప్రస్తుతం టాలీవుడ్‌లో, సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. సాయి దుర్గా తేజ్ పెళ్లికి సంబంధించిన వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు మెగా కుటుంబం నుంచి గానీ, ఆయన వ్యక్తిగత బృందం నుంచి గానీ అధికారిక ప్రకటన రాలేదు. సాయి దుర్గా తేజ్ నిశ్చితార్థం ఈ నెల 5న హైదరాబాద్‌లో జరగనున్నట్లు ప్రచారం సాగుతోంది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను ప్రైవేట్‌గా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఎవరనే విషయాన్ని మాత్రం ఇప్పటివరకు వెల్లడించలేదు. కాబోయే జీవిత భాగస్వామికి సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది.

ఇక నిశ్చితార్థంతో పాటు పెళ్లి తేదీ కూడా ఖరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. డిసెంబర్ 10న వివాహ వేడుక నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పెళ్లి అనంతరం సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, ఇతర అతిథుల కోసం ప్రత్యేకంగా రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ తేదీలు, వేడుకల వివరాలపై క్లారిటీ రావలసి ఉంది. సాయి దుర్గా తేజ్ పెళ్లి వార్తలు బయటకు రావడంతో మెగా అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.



నిశ్చితార్థం ఎక్కడ జరుగుతుంది? ఆయనకు కాబోయే భార్య ఎవరు? పెళ్లికి మెగా కుటుంబంలోని ప్రముఖులంతా హాజరవుతారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. త్వరలోనే మెగా కుటుంబం నుంచి ఈ విషయంపై స్పష్టత వస్తుందని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం సాయి దుర్గా తేజ్ ‘సంబరాల ఏటి గట్టు’ సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రంపై అభిమానుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. సినిమా పనుల్లో బిజీగా ఉన్న ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పెళ్లి వార్తలు ఇప్పుడు టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా పెళ్లి వార్త కూడా ఇటీవల అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. అమెరికాలో నివసిస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను ఆయన వివాహం చేసుకోబోతున్నట్లు ఇప్పటికే వెల్లడించారు. తమది పెద్దలు కుదిర్చిన వివాహమని తేజ సజ్జా తెలిపారు. తనకు కాబోయే భార్యకు సినిమా పరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదని, ఆమె అమెరికాలో పెరిగారని, వారి కుటుంబం వ్యాపార రంగంలో ఉందని వివరించారు.

## డాక్టర్ డూమ్ హవా: ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ నుంచి కొత్త పోస్టర్లు విడుదల!




మార్వెల్ స్టూడియోస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ పై ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ క్రమంలో తాజాగా చిత్ర బృందం ఈ సినిమా నుంచి 5 సరికొత్త పోస్టర్లను విడుదల చేసింది. ఈ పోస్టర్లలో మార్వెల్ సినీ విశ్వంలోని అత్యంత శక్తివంతమైన ప్రతినాయకులలో ఒకరైన డాక్టర్ డూమ్‌ను ప్రధానంగా చూపించారు. భారీ తారాగణం, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు, ఊహకందని మలుపులతో కూడిన కథాంశంతో ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతోంది. మార్వెల్ సినిమాల ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది అత్యంత కీలకమైన మరియు భారీ సినీ వేడుకల్లో ఒకటిగా నిలవనుంది.ఈ చిత్రం 2026 డిసెంబర్ 17న భారతదేశంలోని థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.